E69 NEWS
# తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక : 129 గురువారం, ఏప్రిల్ 16, 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## తెలంగాణలో కొత్తగా 10 లోక్‌సభ స్థానాలు

హైదరాబాద్ :త్వరలో దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సరిహద్దులు మారబోతున్నాయి. ప్రస్తుతం దేశంలో 543 సీట్లు ఉండగా వాటిని 850 కి పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే జరిగితే తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. 1. పెరగనున్న ఎంపీ సీట్ల సంఖ్యప్రస్తుతం తెలంగాణలో 17 లోక్‌సభ (ఎంపీ) స్థానాలు ఉన్నాయి. కొత్త విభజన తర్వాత ఈ సంఖ్య 26 లేదా 27కు పెరిగే అవకాశం ఉంది. అంటే అదనంగా మరో 9 నుండి 10 కొత్త నియోజకవర్గాలు ఏర్పడతాయి. 2. హైదరాబాద్ చుట్టుపక్కలే అధికంకొత్తగా వచ్చే ఎంపీ సీట్లలో 3 లేదా 4 కేవలం హైదరాబాద్, రంగారెడ్డి పరిసరాల్లోనే వచ్చే అవకాశం ఉంది. జనాభా ఎక్కువగా ఉన్న మల్కాజిగిరి, సికింద్రాబాద్, భువనగిరి వంటి చోట్ల విభజన జరిగి కొత్త సీట్లు పుట్టుకొస్తాయి. మల్కాజిగిరి నియోజకవర్గం ఇప్పటికే దేశంలోనే అత్యధిక ఓటర్లున్న ప్రాంతంగా రికార్డు సృష్టించింది, కాబట్టి దీనిని ఖచ్చితంగా విభజిస్తారు. 3. ఏ జిల్లాల్లో కొత్త సీట్లు రావచ్చు?2011 జనాభా లెక్కల ప్రకారం ఈ విభజన జరుగుతుంది. దీనివల్ల ఏయే ఉమ్మడి జిల్లాల్లో మార్పులు రావచ్చో ఇక్కడ తెలుసుకోండి..ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్: వీటిని విభజించి కొత్తగా 2 సీట్లు ఇచ్చే ఛాన్స్ ఉంది. ఉమ్మడి మెదక్: ప్రస్తుతం ఇక్కడ 2 సీట్లు ఉన్నాయి, కొత్తగా మరొకటి రావచ్చు. ఉమ్మడి మహబూబ్‌నగర్: ఇక్కడ కూడా మరో కొత్త సీటు వచ్చే అవకాశం ఉంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ: ఈ జిల్లాలను సర్దుబాటు చేసి మరో 1 లేదా



2 సీట్లు పెంచవచ్చు. 4. ఎందుకు ఈ మార్పు?జనాభా పెరిగినప్పుడు, ప్రతి లక్షల మందికి ఒక ప్రతినిధి (ఎంపీ) ఉండాలనే నిబంధన ప్రకారం నియోజకవర్గాల పరిధిని మారుస్తారు. రంగారెడ్డి జిల్లా అప్పట్లో రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న జిల్లాగా ఉండటమే ఇక్కడ ఎక్కువ సీట్లు పెరగడానికి ప్రధాన కారణం. ఈ ప్రతిపాదనలపై తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. జనాభాను నియంత్రించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తమకు, ఈ జనాభా ఆధారిత సీట్ల పెంపు అన్యాయం చేస్తుందని అవి భావిస్తున్నాయి. ప్రధానంగా తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ దీనిని రాష్ట్ర ప్రయోజనాలపై దాడి అని అభివర్ణించగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇది దేశ సమాఖ్య వ్యవస్థ సమతుల్యతను దెబ్బతీస్తుందని దేశ ప్రధానికి లేఖ రాశారు. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరగడం వల్ల, భవిష్యత్తులో దేశ రాజకీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కబడుతుందనేది ప్రధాన ఆందోళన. మాజీ కేంద్ర మంత్రి చిదంబరం గణాంకాలతో వివరిస్తూ, ప్రస్తుత నియోజకవర్గాల మార్పు వల్ల దక్షిణాది రాష్ట్రాల వాటా 24.3% నుండి 20.7%కి పడిపోతుందని హెచ్చరించారు. ఇది ఒక దురుద్దేశపూరిత కుట్ర అని ఆయన విమర్శించారు.నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ప్రధాన రాష్ట్రాల్లో సీట్ల మార్పులు ఈ విధంగా ఉండే అవకాశం ఉంది:తమిళనాడు ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలను కలిగి ఉంది. ఒకవేళ నియోజకవర్గాల పునర్విభజన కేవలం 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరిగి ఉంటే, దానికి 49 స్థానాలు లభించి ఉండేవి. కానీ, అన్ని రాష్ట్రాల వాటాలను దామాషా పద్ధతిలో 50% మేర పెంచాలన్న భారత ప్రభుత్వ సూత్రం ప్రకారం, ఇప్పుడు దానికి 59 స్థానాలు లభిస్తాయి.

### నియోజకవర్గాల పునర్విభజన బిల్లును
## వ్యతిరేకిస్తున్నాం



న్యూ ఢిల్లీ : డీలిమిటేషన్ బిల్లుకు సంబంధించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశా రు. రాజకీయ లబ్ధి కోసం కేంద్రం ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు.“మహిళా రిజర్వేషన్ బిల్లుకు మేమంతా అనుకూలం. కానీ వారు దాన్ని తీసుకువచ్చిన విధానం పట్ల మాకు అభ్యంతరాలున్నాయి. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం. కేవలం ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడానికే ప్రభుత్వం ఇలా చేస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు మద్దతు ఇవ్వాలని మేమంతా నిర్ణయించాం. 2010 నుంచి 2023 వరకు రాజ్యాంగ సవరణకు అంగీకరించాం. పాత సవరణలనే అమలు చేయాలని కోరుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) విషయంలో వారు(ప్రభుత్వం) కొన్ని గిమ్మిక్కులు చేస్తోంది. పార్టీలన్నీ ఏకతాటిపై నిలిచి పార్లమెంటులో ఐక్యంగా పోరాడాలి. మేం ఈ బిల్లును వ్యతిరేకిస్తాం, కానీ మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. ఈ బిల్లులో వారు పొందుపరిచిన విధానం చూస్తే కనీసం జనాభా లెక్కల ప్రక్రియను కూడా పూర్తి చేయకుండానే డీలిమిటేషన్ అంశాన్ని చేర్చారు. రాజ్యాంగ అధికారాలన్నిటినీ కార్యనిర్వాహక వ్యవస్థ తన గుప్పిట్లోకి తీసుకుంటోంది. ప్రధానంగా వ్యవస్థలు, పార్లమెంటు చేతుల్లో ఉండాల్సిన అధికారాన్ని ఎప్పుడైనా డీలిమిటేషన్ మార్చుకునే వీలుగా వారు తమ చేతుల్లోకి తీసుకున్నారు. అసోం, జమ్మూకశ్మీర్‌లో వారు ఇప్పటికే మమ్మల్ని మోసం చేశారు.”

## మహిళా బిల్లుకు బీఆర్ఎస్ ‘జై’
### నియోజకవర్గాల విభజనపై వెయిట్ అండ్ సీ!

హైదరాబాద్ : మహిళా రిజర్వేషన్ల బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలపాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిర్ణయించింది. మంగళవారం ఎర్రవల్లి నివాసంలో పార్టీ అధినేత కేసీఆర్‌తో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావులు భేటీ అయ్యారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న బిల్లులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. మహిళా రిజర్వేషన్ల అమలు ఇప్పటికే చాలా ఆలస్యమైందని, అందుకే రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు ఈ బిల్లుకు పూర్తి మద్దతు ఇవ్వాలని కేసీఆర్ స్పష్టం చేశారు. గతంలోనే తెలంగాణ అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్లకు మద్దతుగా తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.అయితే, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో మాత్రం భారాస ఆచితూచి అడుగువేయాలని నిర్ణయించుకుంది. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనే ఆందోళన పార్టీ నేతల్లో వ్యక్తమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న లోక్‌సభ స్థానాల్లో దక్షిణాది వాటా 24 శాతంగా ఉంది. కొత్త విభజన వల్ల ఈ శాతం తగ్గితే ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యం పెరుగుతుందని, ఇది అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాలకు నష్టదాయకమని చర్చించారు.అన్ని రాష్ట్రాల్లో ప్రస్తుతమున్న నిష్పత్తి దెబ్బతినకుండా, సీట్ల సంఖ్యను పెంచితే బాగుంటుందని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, కేంద్రం ప్రవేశపెట్టే బిల్లులో ఎలాంటి నిబంధనలు ఉంటాయో తెలియకుండా ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం సరికాదని బీఆర్ఎస్ భావిస్తోంది. పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత, అందులోని అంశాలను



క్షుణ్ణంగా పరిశీలించి, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా ఉంటేనే మద్దతు ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఈ కీలక భేటీలో కేవలం పార్లమెంటు అంశాలే కాకుండా.. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభ, అలాగే ఏప్రిల్ 27న జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కూడా కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. లోక్ సభలో ప్రాతినిధ్యం లేకపోయినా, రాజ్యసభలో ఉన్న ముగ్గురు ఎంపీల ద్వారా పార్టీ గళాన్ని బలంగా వినిపించాలని వ్యూహం రచించారు.

### ఏపీలో ఘోర ప్రమాదం
**- ఇంట్లో పేలిన డిటోనేటర్లు**
**అక్కడికక్కడే ఐదుగురు మృతి**



శ్రీ సత్యసాయి జిల్లా: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాదం సంభవించింది. కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో పేలుడు భయంకరమైన విధ్వంసాన్ని సృష్టించింది. భూమి కంపించినట్లు, ఆకాశం విరిగిపడినట్లు భారీ శబ్దంతో ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు పేలాయి. దీంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా అరుపులు, కేకలతో భీతావహ దృశ్యాలతో దద్దరిల్లింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఐదుగురు ప్రాణాలు విడిచారు. 20 మంది తీవ్రంగా గాయాలపాలయ్యారు. డిటోనేటర్లు పేలుడు తీవ్రతకు ఇంటి గోడలు పగిలిపోయాయి. చుట్టుపక్కల నివాసాలు సైతం దెబ్బతిన్నాయి. ఆ ఇంట్లో ఉన్న వారు ఏం జరిగింతో తెలుసుకునేలోపే ప్రాణాలు విడిచారు.

### 24ఏళ్లలో మోదీపై ఒక్క
## అవినీతి మచ్చ లేదు



బంగాల్: బంగాల్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తృణమూల్ కాంగ్రెస్? దోచుకున్న ప్రతి పైసాను వడ్డీతో సహా తిరిగి వసూలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. 24 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలో ఉన్నప్పటికీ, ఆయనపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉత్తర బంగాల్?లోని జల్పాయ్‌గుడి జిల్లా రాజ్‌గంజ్‌లోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.“ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికారం నుంచి వైదొలగడం ఖాయం. ఆ ప్రక్రియను ప్రారంభించే బాధ్యత ఇక్కడ నుంచే ప్రారంభమవుతుంది. ప్రధాని మోదీ గుజరా త్‌లో 12 ఏళ్లు పాలించారు. కేంద్రంలో మరో 12 ఏళ్లుగా నాయకత్వం వహిస్తున్నారు. అయి నా సరే ఒక్క రూపాయి అవినీతి ఆరోపణ కూ డా ఎదుర్కోలేదు. బంగాల్‌లో బీజేపీని అధికార ంలోకి తీసుకురండి. టీఎంసీ నాయకులు ప్రజల చి దొంగలించిన ప్రతి పైసాను, వడ్డీ తో సహా మేం తిరిగి రాబడతాం” అని అమిత్ షా తెలిపారు.

### ఈ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ
## తీసుకోవాలి



న్యూ ఢిల్లీ :ప్రజలందరూ 9 పనులు చేస్తామంటూ ప్రతిజ్ఞ తీసుకోవాలని కోరారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నీటి సంరక్షణ, ప్రకృతి వ్యవసాయం నుంచి ఫిట్‌నెస్, సేవ వరకు 9 ప్రతిజ్ఞలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి చెందిన కర్ణాటక, భారత్?ను సాకారం కోసం 9 పనులు చేయాలన్నారు. కర్ణాటక మాండ్య జిల్లాలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ, ఆదిచుంచనగిరి మఠంలో గురు భైరవైఖ్య మందిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, ఈ మేరకు 9 ప్రతిజ్ఞలు పాటించాలని చెప్పారుమాతృమూర్తి పేరిట మొక్క నాటాలని మోదీ పిలుపు ఈ సందర్భంగా మాట్లాడిన మోదీ, మొదటి వాగ్దానంగా జల సంరక్షణను ప్రస్తావించారు. తర్వాత ప్రతి ఒక్కరూ 3 మొక్కలు నాటాలని సూచించిన ప్రధాని, అందులో ఒకటి తమ మాతృమూర్తి పేరిట నాటాలని కోరారు. బహిరంగ, మతపరమైన ప్రాంతాల్లో పరిశుభ్రత, స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, స్థానిక పర్యాటకాన్ని ప్రోత్సహించడ ం, చిరుధాన్యాలు తినడం, నూనె వాడకాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన భోజనం చేయడం వంటి ప్రతిజ్ఞలు చేయాలని సూచిం చారు. యోగా, శారీరక దారుఢ్యం, ప్రకృతికి సేవ చేయడం వంటి అంశాలను కూడా ప్రస్తా వించారు.“శ్రీ కాల భైరవ ఆలయాన్ని సందర్శిం చి పూజలు చేయడం, శ్రీ గురు భైరవైక్య ఆలయాన్ని ప్రారంభించడం నా మనసులో ఎప్పటికీ నిలిచిపోతాయి. మీ అందరి మధ్యకు వచ్చే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా హృదయం ప్రస్తుతం ఎన్నో భావోద్వేగాలతో నిండిపోయింది. వాటిని మాటల్లో వర్ణించడం కష్టం. భారతదేశం వేల సంవత్సరాలుగా వర్ధిల్లుతున్న ఒక సజీవ నాగరికత. ప్రపంచంలోని అతి తక్కువ దేశాలకు మాత్రమే ఇంత సుదీర్ఘ కాలం పాటు నిలిచి ఉండే సంప్రదాయాలు ఉన్నాయి. ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం సంప్రదాయ నిరంతరతకు ప్రతీక. దాదాపు 2,000 సంవత్సరాల చరిత్ర ఈ మఠానికి ఉంది. మన సమాజంలో కేవలం ఆధ్యాత్మిక మార్గదర్శకత్వానికే పరిమితం కాని మహనీయులు పుడుతూనే ఉన్నారు. వారు ప్రజల మధ్యే జీవించారు. వారు ప్రజల సుఖదుఃఖాలను అర్థం చేసుకున్నారు.

### డీలిమిటేషన్‌తో అన్యాయం చేస్తే పెను
## ఉద్యమం తప్పదు



హైదరాబాద్, ఏప్రిల్ 15: నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక జారీ చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణగానో మిగిలిపోదని అన్నారు. మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తేల్చి చెప్పారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన స్టాండ్‌కే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. ‘ఢిల్లీ పాలకులు మా మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం’ సోషల్ మీడియా ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

## భగ్గుమంటున్న భానుడు
### హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..!

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఎండలు మండిపోతు న్నాయి. మధ్యాహ్నమైతే చాలు భానుడు భగ్గుమం టున్నాడు. దాంతో వాతావరణ కేంద్రం హైదరాబాద్ సహా పలు జిల్లా లకు ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది. ఆరెంజ్ అలర్ట్ జారీచేయబడిన జిల్లాల్లో ఉమ్మడి ఆదిలా బాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి ఉన్నాయి.



రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ ఉష్ణోగ్రత ్లు 43 డిగ్రీలు దాటి నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా మరో ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడు రోజులు పలు జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరిం చింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇవాళ నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని, గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులా ంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. వడగాలులు వీచే జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలర్ట్ జారీచేసింది.

# ఈ నెల 20న కరాటే సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 15**

స్టేషన్ ఘనపూర్ పట్టణంలో డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ (షావలిన్ కుంగ్ ఫూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న కరాటే సమ్మర్ క్యాంప్ ప్రారంభం కానుంది.స్థానిక బాలికల పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 20వ తేదీ నుండి ఈ సమ్మర్ క్యాంప్ ప్రారంభం కానుంది. బ్లాక్ బెల్ట్ సిక్త్ డాన్ పెసరు సారయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మార్షల్ ఆర్ట్స్ విద్య ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటున్నదని నిర్వాహకులు పేర్కొన్నారు.చిన్న వయస్సు నుంచే బాలబాలికలు స్వీయరక్షణ విద్యను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం కూడా పెరుగుతుందని తెలిపారు.చదువుతో పాటు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దుతుందని అన్నారు.ఈ సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు ప్రాథమిక మరియు ప్రావీణ్య స్థాయి శిక్షణ అందించబడనుంది.ముఖ్యంగా స్టిక్,ఇండియన్ స్టిక్,జిమ్నాస్టిక్స్,కటాస్, నాంచాక్,స్ప్రింగ్ వంటి విభాగాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని నిర్వాహకులు వెల్లడించారు.అనుభవజ్ఞులైన శిక్షకుల పర్యవేక్షణలో ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగనున్నాయి.ఆసక్తి గల బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను



మెరుగుపర్చుకోవాలని నిర్వాహకులు కోరారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఈ సమ్మర్ క్యాంప్‌లో చేర్పించి వారి భద్రత,ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాస్టర్లు పెసరు సారయ్య,వంగ శ్రీనివాస్,గోనెల ఉపేందర్,మహమ్మద్ రజాక్,శివ,మహమ్మద్ జావిద్,చిలగాని శ్రీశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మంపేటలో విద్యార్థులకు వాటర్ కూలర్, జిరాక్స్ ప్రింటర్ అందజేత

**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్, ఏప్రిల్ 15**



వరంగల్ జిల్లాలోని తిమ్మంపేట ప్రాథమిక పాఠశాలలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ పథకం కింద వారోరా కర్నూల్ పవర్ ప్లాంట్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు వాటర్ కూలర్ మరియు జిరాక్స్ ప్రింటర్‌ను సంస్థ ప్రతినిధులు అందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు అమరనాథ్ సహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ మండల రాకేష్, కుమార్, వెన్నెల టీ మల్లయ్య, కుంబోజి శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ టీ. అనిత, ప్రధానోపాధ్యాయులు టీ. తిరుమల్ రాజు, రామానుజం, చిన్నపు రెడ్డి, ఉషారాణి, సుమతి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సంస్థ అందిస్తున్న సహకారాన్ని పలువురు ప్రశంసించారు.

# ప్రజలందరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్ 15**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా స్టేషన్ ఘనపూర్ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి



గాంధీ సెంటర్ లో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్వేతా రెడ్డి మాట్లాడుతూ వాహనాలు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని,రోడ్డుపైవేగంగా వెళ్లకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఈ అవగాహన ర్యాలీ, మానవహారంలో సిఐ జి.వేణు, ఎస్సైలు వినయ్, రమేష్, మనీషా,విద్యాధికారి కొమురయ్య, జిల్లా ఐఈసిఓ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిట్టగూడెంలో అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం--కేసు నమోదు



**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఏప్రిల్ 15**

జనగామ జిల్లా ఘనపూర్ స్టేషన్ మండలంలోని జిట్టగూడెం గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.గ్రామానికి చెందిన నునవాత్ మహేందర్ (తండ్రి: తెజ్యా) అనే వ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తన ఇంట్లో నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో అధికారులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో పౌరసరఫరాల శాఖ డీటీ ఇ. శ్రీనివాసు, గిర్దావర్ శ్రీకాంత్, జీపీఓ ఉపేంద్ర, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్ మరియు కానిస్టేబుల్ జమాల్ పాల్గొన్నారు. తనిఖీలలో పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారుల ద్వారా నునవాత్ మహేందర్‌పై 6.ఎ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# లంబాడీల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా మహా భోగ్ భండార్ కార్యక్రమం

**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ ఏప్రిల్ 15**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాలో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మహా భోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. భావసింగ్ మహారాజా, మ్యారమా భవానీ క్షేత్ర మాకుల జాతర మరియు మాజీదేవ్ జాతర మజీర్ హాట్ సందర్భంగా ఈ కార్యక్రమం ప్రత్యేకంగా జరిగింది.ఈ సందర్భంగా జాతి సాధువులు, సంతులు, బావోజీలు, భగత్‌ల చేతుల మీదుగా మహా భోగ్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఆర్‌టీఎస్ రిటైర్డ్ అధికారి కస్నా నాయక్ సమక్షంలో జాతి గురువులు మరియు







సప్త భవానీ మాతల చిత్రపటాలను ప్రదర్శించి, పూల దండలతో అలంకరించారు.ఈ కార్యక్రమంలో లంబాడీల సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సమాజ ఐక్యతను బలోపేతం చేసే ఈ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది.కార్యక్రమంలో అడ్వకేట్ విభాగ కార్యదర్శి హరి నాయక్, బీజేపీ జిల్లా నాయకులు సుధాకర్ నాయక్, బావోజీల సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సీతారామ్ బానోతు, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి బానోతు ప్రవీణ్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్ ఆంగోత్,




ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాలు నాయక్ బోడ, వస్య నాయక్, రంజా హర్యావత్, బాసు నాయక్, నరేష్ నాయక్, మోహన్ నాయక్ గూగులోత్, దేవేందర్ నాయక్, భూక్యా గోపి నాయక్, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నుండి తెలంగాణకు సేవా చేయూత--వృద్ధులకు అన్నదానం



**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 15**

జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం, సీతారామపురం గ్రామంలోని ప్రేమ సదన్ వృద్ధాశ్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు చెందిన రాజ్ కుమార్ ఏడూరు -- ఉషారాణి ఏడూరి దంపతులు తమ 27వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని 20 మంది వృద్ధులకు మటన్‌తో భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు, 20 మందికి బాదాం పాల డబ్బాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వృద్ధులు మరియు ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, దూర ప్రాంతమైన నెల్లూరు నుండి కూడా ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ కార్యక్రమాలకు సహకరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.వృద్ధులందరూ రాజ్ కుమార్ -- ఉషారాణి దంపతుల కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, వారి కుటుంబ సభ్యులు, పిల్లలపై భగవంతుని ఆశీస్సులు ఉండాలని హృదయపూర్వకంగా దీవించారు.ఫౌండేషన్ అధ్యక్షులు పెదపూడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ఈ ఆశ్రమానికి తాను సుమారు 35 కిలోమీటర్ల దూరం నుండి వచ్చినప్పటికీ వృద్ధులకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఎంత కష్టం ఉన్నా ఏదో ఒక సేవ చేయాలనే తపన తనను ముందుకు నడిపిస్తోందని చెప్పారు.ఈ సేవా కార్యక్రమాలకు ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న కృషి మరియు దాతల సహకారం కారణమని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు నుండి జనగామ వరకు దూరం ఉన్నప్పటికీ సహాయం అందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.వృద్ధులకు సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఆశ్రమ నిర్వాహకులు కూడా అధ్యక్షులు ప్రసన్న కుమార్‌ను అభినందిస్తూ, ఇంత దూరం వచ్చి సేవ కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని ప్రశంసించారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రాల మధ్య స్నేహభావం, మానవత్వం మరింత బలపడుతున్నదని నిర్వాహకులు పేర్కొన్నారు.

# తమ్మడపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ ఏప్రిల్ 15**

జనగామ జిల్లా జఫర్గఢ్ మండలం తమ్మడపల్లి (జి) గ్రామంలోని దుర్గమ్మ గుడి వద్ద బుధవారం నుండి ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా గ్రామ రైతులు తమ పంటను సులభంగా విక్రయించుకునే అవకాశం కల్పించడం జరిగింది.గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వడ్లను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని కోరారు.రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో రైతులకు మార్కెట్‌కు వెళ్లే భారాన్ని తగ్గించి, నేరుగా గ్రామంలోనే పంట విక్రయం సౌకర్యం కల్పించబడినట్లు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

గురువారం,
ఏప్రిల్ 16 2026



## రీయింబర్స్మెంట్ బకాయిలపై ఎబివిపి ఆందోళన--తరగతుల బహిష్కరణ



**తెలుగు గళం న్యూస్ వీరపట్నం ఏప్రిల్ 15**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వీరపట్నం జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఎబివిపి గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రెటరీ పృథ్వీ తేజ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాట మార్చిందని ఆరోపించారు. ప్రైవేట్ కళాశాలలు హైకోర్టును ఆశ్రయించినా ప్రభుత్వం సరైన స్పందన ఇవ్వలేకపోతుందని, కనీసం కౌంటర్ దాఖలు చేయలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే ఎబివిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ పటేల్, స్టేట్ టెక్నికల్ సెల్ కో-కన్వీనర్ గుణవంత్, నగర్ కార్యదర్శి మహేందర్, అజయ్, యశ్వంత్, ఆకాశ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల అరెస్టులు”

**- గ్రామ సభలో తీర్మానం లేకుండా నిర్మిస్తే సహించం: పాలా వెంకటరెడ్డి(బిఆర్ఎస్ మండల అధ్యక్షులు)**






**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్ 15(తెలుగుగళం) న్యూస్:**
సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలోని వెన్నచేడు వెంకటాపురం గ్రామంలో నిర్మించనున్న విద్యుత్ సబ్ స్టేషన్ కు బుదవారం భూమి పూజ,శంకుస్థాపన చేయనున్నారు.అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లు హాజరుఅవనున్నారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు ఆ స్థలంలో నిర్మించడంతో పక్కనే ఉన్న నివాస ప్రజలకు,పెట్రోల్ బంక్ కు,బీసీ బాలుర వసతి గృహానికి ప్రమాదం వాటిల్లుతుందని గతంలో ఆందోళనలు చేసిన విషయాలు పరిగణలోకి తీసుకొని అడ్డుకుంటారని గ్రహించిన వేంసూరు పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.అరెస్టయిన వారిలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాలా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు,గ్రామ సర్పంచ్ సాధు లక్ష్మీ,పాలా గంగాధర్ రెడ్డి,సాధు అర్జున్ రావు లు వున్నారు.ఈ సందర్భంగా పాలా వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి మెజార్టీ ప్రజల అనుమతి తీసుకోకుండా నిర్మించడం సరి కాదని,జనావాసాల దగ్గరలో,పెట్రోల్ బంక్ సమీపంలో,రైతు వేదిక పక్కన,బీసి బాలుర వసతి గృహానికి దగ్గరలో నిర్మించడం ప్రమాదాలు జరిగే దానికి దోహదం చేస్తుందని,గ్రామానికి దూరంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని రెవిన్యూ అధికారులకు చూయించినా పట్టించుకోలేదని,అధికారులపై అధికార పార్టీ నేతల ఒత్తిడి ఎక్కువగా ఉన్నట్టు అనిపిస్తుందని అన్నారు.

# సీబీఎస్ఈ ఫలితాల్లో ఏకశిల విద్యార్థుల ప్రభంజనం

**విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి**

**తెలుగు గళం న్యూస్ హనుమకొండ /ఏప్రిల్ 15**
హనుమకొండ జిల్లా :కేంద్ర మాధ్యమిక విద్యా మండలి సీబీఎస్ఈ బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో హన్మకొండలోని ఏకశిల హైస్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. అత్యున్నత మార్కులతో పాఠశాల కీర్తిని దశదిశలా,వ్యాపింపజేశారు. విద్యార్థులు సాధించిన కొన్ని అత్యున్నత మార్కులు ఇలా ఉన్నాయి. 492, 492, 490, 489, 488, 488, 487, 484, 482, 480. ఇలా వరుసగా మెరుగైన స్కోర్లతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. నిన్న విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలతో పాటు,నేటి సీబీఎస్ఈ ఫలితాల్లోనూ తమ విద్యార్థులు ఘనవిజయం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా,విద్యార్థుల్లో సృజనాత్మకత ను వెలికితీస్తూ, పాఠ్యేతర అంశాల్లోనూ వారికి పట్టు సాధించేలా శిక్షణ ఇవ్వడం వల్లే ఈ విజయాలుసాధ్యమవుతున్నాయి. తల్లిదండ్రులు మాపై ఉంచిన నమ్మకాన్ని,నిలబెట్టుకుంటూ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు జేతి కొండల్ రెడ్డి, సువిజా రెడ్డి, చిదురాల దినేష్ రెడ్డి, చిదురాల శ్రావణి రెడ్డి,ప్రిన్సిపల్ ఎండి బాబా, కేడీ స్వర్ణ రాజు, జీ రామ్ ప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## యువత శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి!




**తెలుగు గళం న్యూస్ అయినవోలు/ఏప్రిల్ 15**
హనుమకొండ జిల్లా:ఆరోగ్యం మహాభాగ్యం అనే నినాదంతో అయినవోలు మండల కేంద్రంలో ఉన్నటువంటి యువతకు మానసిక శారీరక రుగ్మతకు చేయుతనందిస్తూ వాకర్స్ అసోసియేషన్ గా ఏర్పడి ముఖ్య సలహాదారులుగా గడ్డం రఘు వంశీ గౌడ్ అయినవోలు గ్రామ సర్పంచ్,మాజీ ఉపసర్పంచ్ అడ్డగుడి సతీష్ కుమార్, అసోసియేషన్ అధ్యక్షులుగా కొత్తూరి గంజి అనిల్ కుమార్ కార్యదర్శి పైండ్ల నవీన్, కోశాధికారి పాక రాజ్ కుమార్ గా నియామకం జరిగినది. టీ షర్ట్స్ బహుకరణ మార్నేని ఉదయభానురావు, ఇవ్వడం జరిగింది. మరియు వాకర్స్ ఒకరికొకరు తమ వంతు సహాయంగా ఆర్థికంగా నగదు ప్రోగు చేయగా ప్రతిరోజు బ్రేక్ ఫాస్ట్ లో భాగంగా ఈ రోజు రాగి జావా ఇతరత్రా చిరుధాన్యాలు ఐదు రోజులకు మెనూ ప్రకారం గా ఇవ్వడం జరుగుతుంది. ఇది కేవలం ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేయడం జరుగుతుంది. యువత కు ప్రోత్సహిస్తున్న వారరందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు భద్రత -- బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం








**ధర్మసాగర్, (తెలుగు గళం)ఏప్రిల్ 15:**
ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో రోడ్డు భద్రత, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు ,గ్రామస్థుల్లో చైతన్యం కల్పించేందుకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి, విపివో సురేష్,ఇన్చార్జి ఉపాధ్యాయురాలు ఉమాదేవి, హనుమకొండ జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారి, పోలీస్ కానిస్టేబుల్స్ సురేష్, యమున మరియు బాల్యవివాహాల నిర్మూలన అధికారి పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై పోలీస్ కానిస్టేబుల్స్ విపివో సురేష్,యమున మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నేటి బాలురే రేపటి భావి భారత పౌరులని, సామాజిక సేవలో ప్రధాన భూమిక విద్యార్థులదని అవగాహన కార్యక్రమంలో విన్నటువంటి ప్రతి విషయాన్ని ఆచరణలో పెట్టాలని ఆదర్శంగా నిలవాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ వినియోగం పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటి తీవ్రత గురించి వివరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్యవివాహాల నిర్మూలన అధికారి మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక వ్యాధి అని తెలిపారు. చట్ట ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం జరపడం నేరమని స్పష్టం చేశారు. అలాంటి వివాహాలను ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి బాల్య వివాహాలను అరికట్టాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి మాట్లాడుతూ రోడ్డు భద్రత, బాల్య వివాహాల నిర్మూలన రెండూ సమాజ అభివృద్ధికి కీలకమని తెలిపారు. గ్రామస్థులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని, అలాగే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు పాఠశాల ముందు రోడ్డుపై మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత,బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వార్డు సభ్యుడు, గ్రామస్థులు,పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, చట్టాలపై అవగాహన పెంపొందించడంలో విశేష ఫలితాలు కనిపించాయి.

## మండల స్థాయి గ్రామసభలు విజయవంతంగా నిర్వహించాలి--కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎంపిడివోలుకు ఆదేశించారు. బుధవారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో గ్రామసభల నిర్వహణపై సమీక్షిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్య పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం గ్రామసభల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి మండలంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొని, ప్రగతి ప్రణాళిక లక్ష్యాలు, అమలు విధానం, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలను స్పష్టంగా వివరించాలని సూచించారు. గ్రామసభల సందర్భంగా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమాలు పారదర్శకంగా, సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామసభలకు హాజరయ్యే ప్రజలకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు. గ్రామసభలకు ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ వర్గాల ప్రజలను విస్తృతంగా ఆహ్వానించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి లో పంజాల శ్రీరామ్ చేరిక





**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 15**
నర్సంపేట నియోజకవర్గం బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ నర్సంపేట మున్సిపాలిటీ 29వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన పంజాల శ్రీరామ్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి హైదరాబాదులోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతి లో మంగళవారం సాయంత్రం హైదరాబాద్ జాగృతి పార్టీ కార్యాలయంనీకి చేరుకోవడం జరిగింది. భవిష్యత్తులో పార్టీగా అవతరించబోయే తెలంగాణ జాగృతి లో పార్టీ నిబంధనలకు లోబడి పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలియజేయడం జరిగింది. ఈ చేరికకు సహకరించిన నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తడిగొప్పు ల మల్లేష్ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నవీన చారి రాష్ట్ర జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026 లో చోటు దక్కించుకున్న చిన్నారులు

- మొదటి సంతానం కూతురు అక్షర 2020 జూన్ 3 వ తేదీన జన్మించింది
- రెండవ సంతానం అర్జున్ 2022 జూన్ 3 వ తేదీన జన్మించడం జరిగింది
- మూడవ సంతానం కుమారుడు ఆదిత్య 2024 జూన్ 3న జన్మించ జరిగింది







**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ // 15**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని శాంతినగర్ లో నివాసం ఉంటున్న చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లికి చెందిన మాజీ సైనికులు చింతకింది శివకృష్ణ – మౌనిక దంపతులకు ముగ్గురు సంతానం వారికి ముగ్గురు ఒకే నెల ఒకే తేదీన రెండేళ్ల వేవదిలో జన్మించరు.మొదటి సంతానం కూతురు అక్షర 2020 జూన్ 3 తేదీన జన్మించింది. రెండవ సంతానం అర్జున్ 2022 జూన్ 3 తేదీన జన్మించడం జరిగింది.అదేవిధంగా మూడవ సంతానం కుమారుడు ఆదిత్య కూడా 2024 జూన్ 3 తేదీన జన్మించగా వారిని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిని గుర్తించి వారి చిన్నారులను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026లో చోటు సంపాదించుకున్నారు. వారి కుటుంబ సభ్యులను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ఉ మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ కలిసి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నందు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్న చింతకింది అక్షర ఉ వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినరు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి,పొన్నాల మనిషా ప్రకాష్,శ్రీరామోజు రోజా రాణి,ఇస్లావత్ రమా గోపి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్,4వ వార్డు అధ్యక్షులు మంచినీళ్ల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు కొర్ర రాహుల్,ఉపూల శాలూమ్,దేవోజు హేమంత్,భూక్యా గణేష్,చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు పడుతున్న రైతన్నలు

- మక్కల కొనుగోలు లో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రైతులకు మద్దతుగా బిజెపి నాయకుల ధర్నా

**తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/ఏప్రిల్ 15**



వరంగల్ జిల్లా:వర్ధన్నపేట మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ మక్క జొన్నల కొనుగోలు కేంద్రం లో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ జాతీయ రహదారిపై రైతుల కు మద్దతుగా బిజెపి నాయకులు రాస్తారోకి దిగారు. మొక్కజొన్నలు కాంటాలు ఆలస్యం కావడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరియు కాంటాలు అయిన వాటిని తరలించడానికి ట్రాన్స్పోర్ట్ సమకూర్చడంలో ప్రభుత్వం విఫలం చెందడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రైతులకు న్యాయం జరిగే విధంగా ట్రాన్స్పోర్ట్ మరియు కాంటాలను చేపట్టాలని బిజెపి నాయకులు ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి.పింగిలి సంపత్ రెడ్డి. వడ్డే దేవేందర్. మహిళా నాయకురాలు సొల్లేటి హైమావతి గారు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి నిరసనను వ్యక్తం చేశారు.సమయంలో వర్ధన్నపేట ఎస్సై సాయి బాబు, రైతులు మరియు బీజేపీ నాయకులు తో మాట్లాడి కాంటాలు అయ్యే విధంగా ట్రాన్స్పోర్టేషన్ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## మన ఊరు -- మన భద్రత -- మన బాధ్యత" నినాదంతో ఘనంగా 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజల్లో రహదారి భద్రత, నేరాల నివారణపై అవగాహన పెంపొందిస్తోంది. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో రహదారి ప్రమాదాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా యువత నిర్లక్ష్యం, అధిక వేగం, ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన లోపం కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించి హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అదేవిధంగా సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, ఆన్‌లైన్ మోసాలు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, సందేశాలకు స్పందించకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని పేర్కొంటూ, గ్రామ స్థాయి నాయకులు ఈ సమస్యను అరికట్టడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి గ్రామంలో ప్రధాన కూడళ్లలో మరియు ప్రజా ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాలను తగ్గించవచ్చని తెలిపారు.గ్రామ స్థాయిలో సర్పంచులు, కౌన్సిలర్లు ప్రజల్లో అవగాహన కల్పించి యువతను సానుకూల దిశలో నడిపించాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా రహదారి భద్రతా నియమాలు పాటించడం, నేరాలను అరికట్టడం, సమాజ భద్రతకు కట్టుబడి ఉండడం వంటి అంశాలపై సర్పంచులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర రక్షణకు కఠిన చర్యలు--కాళేశ్వరం చెక్‌పోస్ట్ ప్రారంభం




**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కాళేశ్వరం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రైతులకు కనీస మద్దతు ధర సమర్థంగా అందించేందుకు ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకునే దిశగా కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్ తెలిపారు.బుధవారంకాళేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రైతుల ప్రయోజనాలను కాపాడడం, వారికి న్యాయమైన ధర అందేలా చూడడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రవాణా జరిగితే స్థానిక రైతులు నష్టపోతారని పేర్కొంటూ, అలాంటి చర్యలను అరికట్టేందుకు పటిష్ట నియంత్రణ వ్యవస్థను అమలు చేస్తున్నామని తెలిపారు.రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ,పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో 24 గంటలు చెక్‌పోస్ట్ వద్ద నిరంతర పహారా నిర్వహిస్తాయని వెల్లడించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి,అనుమానాస్పద రవాణాపై వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ ద్వారా ధాన్యం రవాణాపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగుతుందని, నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ చర్యల ద్వారా జిల్లాలో రైతులకు న్యాయమైన మద్దతు ధర అందేలా చేయడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాములు, ఎస్సై తమాషా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి శ్రీజ, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు సురేందర్ రెడ్డి, రాజు, గ్రామ పరిపాలన అధికారి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, విద్యుత్ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత"





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్15(తెలుగుగళం)న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే విద్యుత్, ఆరోగ్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలంగాణ రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారితో కలిసి ఆయన పర్యటించారు. కల్లూరులో రూ. 10.50 కోట్లతో నిర్మించిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించడంతో పాటు, నారాయణపురంలో రూ. 2.75 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అలాగే కొత్తగా నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో: సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారు, సిపి సునీల్ దత్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ , విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి,డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెంలో చలివేంద్రం ఏర్పాటు"






**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్15(తెలుగుగళం)న్యూస్:**

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల రామన్నపాలెం గ్రామంలో ఎండాకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు ఉపశమనం కలిగించేలా రామన్నపాలెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.సర్పంచ్ జంజునూరి కృష్ణకుమారి వరప్రసాద్,ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా గ్రామస్తులకు తాగునీటి అవసరం అధికమవుతున్న నేపథ్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వేసవిలో సింగరేణి కార్మికులు జాగ్రత్తలు పాటించాలి"





**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 15(తెలుగుగళం) న్యూస్:** వేసవి కాలంలో ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. బుధవారం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు, డీజీఎం (ఈ ఉ ఎం) సిహెచ్‌పి కె. సోమశేఖరరావు ఆధ్వర్యంలో జేవీఆర్‌సి సిహెచ్‌పి కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత ఉద్యోగులకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాగునీటి వినియోగం, వేడి కారణంగా కలిగే సమస్యలు, నివారణ చర్యలపై వివరించారు. అధిక ఉష్ణోగ్రతల సమయంలో బయట పనులు తగ్గించి, తగినంత నీరు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో: డిప్యూటీ ఎస్ఈ (ఈ ఉ ఎం) డి. రాంబాబు,వెల్ఫేర్ ఆఫీసర్ కె. శ్రీనివాస్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ డి. ప్రసాద్, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ






**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం ఏప్రిల్ 16, ఖమ్మం జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని 48 డివిజన్లో బుధవారం డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాంతంలో లాంచనంగా ప్రారంభించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అంబేద్కర్ నగర్ ప్రాంతంలోని మహిళలు తమ ఓటర్ గుర్తింపు పత్రంను మెప్మా మరియు అంగన్వాడి సిబ్బందికి అందించి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ చీరలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట గోవిందమ్మ రామారావు మాట్లాడుతూ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను వారికి అందించడమే ప్రజాప్రతినిధిగా మా బాధ్యత అని అదే దిశగా ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరే విధంగా అహర్నిశలు మేము కృషి చేస్తుంటామని ఈరోజు పార్టీలకతీతంగా ప్రోటోకాల్ పాటిస్తూ డివిజన్ కార్పొరేటర్ గా రాష్ట్ర ప్రభుత్వ పథకాన్ని ప్రజలకు అందించే క్రమంలో మాకు అవకాశం ఇచ్చి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి కార్పొరేషన్ మేయర్ నీరజా గారికి, కమిషనర్ గారికి, మెప్మా సీ.ఈ.వో మేడం గారికి మరియు సిబ్బందికి ఈ వేదిక ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, కునుపూరి మహేష్, రవీందర్, మస్తాన్, ఆర్టీసీ బాబు, లింగా రెడ్డి,మరియు అంగన్వాడి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్?సీసీ ‘జ’ సర్టిఫికెట్ ఉందా? - రాత పరీక్ష లేకుండా నేరుగా ఇంటర్వ్యూ



**హైదరాబాద్ :** క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయభావం, సమయపాలన పెంచడమే కాదు. ఎన్సీసీ(నేషనల్ కెడెట్ కార్ప్స్?)తో ప్రయోజనాలెన్నో ఉన్నాయి. వివిధ స్థాయిల్లో అందించే ధ్రువపత్రాలు ప్రభుత్వ ఉద్యోగ సాధనలో, ఉన్నత విద్యలో ప్రవేశానికి మంచి బాటలు వేస్తాయని సిద్దిపేట స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సీసీ కేర్ టేకర్ బి.కృష్ణయ్య వెల్లడించారు. ఆయన వెల్లడించిన పలు వివరాలు ఇలా ఉన్నాయి.

డిగ్రీలోనే బీ, సీ సర్టిఫికెట్లను పొందవచ్చు : పాఠశాల స్థాయిలో ఎన్సీసీ -ఏ, ఇంటర్, తత్సమాన స్థాయిలో - బీ, డిగ్రీ స్థాయిలో బీ, సీ సర్టిఫికెట్లను అందుకోవచ్చు. నిర్దేశిత పాఠశాలల్లో 8వ తరగతి నుంచి ట్రైనింగ్ ఇస్తున్నారు. ‘ఏ’ ధ్రువపత్రానికి రెండేళ్ల పాటు శిక్షణ అవశ్యం. ఇంటర్ లేదా డిగ్రీ స్థాయిలో రెండేళ్లు కష్టపడితే ‘బీ’ ధృవపత్రం దక్కుతుంది. ఎన్?సీసీ రాత పరీక్షకు సంబంధించిన సిలబస్ కాస్త కఠినంగానే ఉంటుంది.

అత్యున్నత క్యాంప్‌లకు అర్హత సాధించొచ్చు : సీ సర్టిఫికెట్‌కు ఎన్సీసీలో అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. డిగ్రీ ఏదైనా సరే కనీసం మూడేళ్లు తప్పకుండా శ్రమించాల్సి ఉంటంది. మిలిటరీ స్థాయి కఠోర ట్రైనింగ్‌ను ఇస్తారు. ఏటా 180 చొప్పున క్లాసులు నిర్వహిస్తారు. క్యాంప్‌లు ఉన్నప్పుడు హాజరవడం తప్పనిసరి. వైఈపీ(యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్, విదేశాల్లో), ఆర్డీసీ(రిపబ్లిక్ డే క్యాంప్, కర్తవ్యఫథ్‌లో), టీఎస్సీ(తల్ సైనిక్ క్యాంప్) ట్రెక్కింగ్, ఆర్మీ అటాచ్‌మెంట్ తదితర వాటిల్లో పాల్గొంటే 5 నుంచి 10 శాతం బోనస్ మార్కులు జత చేస్తారు.

ఇవి తప్పనిసరి..

ఏటీసీ లేదా సీఏటీసీ క్యాంపుల్లో పాల్గొంటేనే దానికి సంబంధించిన సర్టిఫికెట్ వస్తుంది.

85 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాల్సిందే.

బీ- సర్టిఫికెట్ ఉంటేనే ‘సీ’ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తారు.

థియరీ - 350, ప్రాక్టికల్స్‌కు 150 మార్కులు మొత్తం 500 మార్కులుంటాయి.

500 మార్కులకు కనీసం 165 స్కోర్ సాధిస్తే అర్హత. 165 నుంచి 250 మార్కులు వస్తే సీ-గ్రేడ్, 250 నుంచి 350 వరకు వస్తే బీ-గ్రేడ్, 350పైన సాధిస్తే ఏ-గ్రేడ్ విద్యార్థుల సొంతం అవుతుంది.

రాత పరీక్ష లేకుండానే ఎస్ఎస్‌బీ(సర్వీస్ సెలక్షన్ బోర్డ్) ద్వారా ఇంటర్వ్యూ ఆధారంగా లెఫ్టినెంట్ కల్నల్‌గా ఉద్యోగం పొందవచ్చు.

ఆర్మీ, ఎయిర్? ఫోర్స్?, నేవీల నియామకాల్లో నేరుగా ఉద్యోగం సాధించవచ్చు.

బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, సీఐఎస్ఎఫ్ విభాగాల్లో నేరుగా ఉద్యోగాలను భర్తీ చేస్తారు.

పోలీసు, అటవీ తదితర యూనిఫాం ఉద్యోగాల్లో సీ సర్టిఫికెట్? కోర్సులకు వెయిటేజీ ఇస్తారు.

ఉన్నత విద్య ప్రవేశాల్లో 2 శాతం రిజర్వేషన్ ద్వారా ప్రవేశాల్లో సులభంగా సీటు దక్కుతుంది.

ఇండియన్ ఆర్మీ షార్ట్ సర్వీస్ కమిషన్ విధానంలో ఏడాదికి రెండుసార్లు ఎన్సీసీ స్పెషల్ ఎంట్రీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్? విడుదల చేస్తూనే ఉంటుంది. డిగ్రీతో పాటు ఎన్సీసీ అర్హత ఉన్నవారు ఈ పోస్టులకు దరఖాస్తు చేస్తుంటారు. వచ్చిన అప్లికేషన్లను అభ్యర్థులు పొందిన అకడమిక్, ఎన్సీసీ సర్టిఫికెట్?లోని మార్కుల ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేస్తారు. ఎన్సీసీ జ లో ఏ గ్రేడ్ ఉంటే 50, బీ గ్రేడ్‌కి 25 బోనస్ మార్కుల వెయిటేజీ ఇస్తారు. అలాగే గ్రాడ్యుయేషన్‌లో పొందిన మార్కులకూ గరిష్ఠంగా 50 బోనస్ స్కోర్‌ను కూడా కేటాయించారు. అనంతరం ఇంటర్వ్యూకు పిలుస్తారు.

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అభ్యర్థులకు బెంగళూరులో ముఖాముఖీ నిర్వహిస్తారు. సైకాలజిస్ట్, ఇంటర్వ్యూ ఆఫీసర్, గ్రూప్ టెస్టింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహిస్తారు. రెండు దశల్లో ఐదు రోజులు ఈ ప్రక్రియలు నిర్వహిస్తారు. తొలిరోజు స్టేజ్-1లో క్వాలిఫై అయిన వారికి తర్వాతి 4 రోజులు నిర్వహించే స్టేజ్-2 ముఖాముఖీకి అనుమతిస్తారు. ఇందులో విజయవంతమైనవారికి మెడికల్? టెస్టులు నిర్వహించి, నేరుగా ట్రైనింగ్?లోకి తీసుకుంటారు.

## సరస్వతి పుష్కరాల నేపథ్యంలో పనులకు వేగం

**నెలాఖరు లోగా స్టోన్ క్లాడింగ్ పూర్తి చేయాలి: కలెక్టర్ రాహుల్ శర్మ**





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కాళేశ్వరం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కర ఘాట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కాళేశ్వరం ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్ స్టోన్ క్లాడింగ్ పనులు,పార్కింగ్ టైల్స్ ఏర్పాటు,మ్యూజియం నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ నాణ్యతను కాపాడుతూ వేగాన్ని పెంచాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సరస్వతి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఘాట్ ప్రాంతంలో జరుగుతున్న స్టోన్ క్లాడింగ్ పనులు ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మ్యూజియం నిర్మాణ పనులు కూడా గడువులోపు పూర్తి చేయాలని, భక్తులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా పార్కింగ్ సదుపాయాలు, మౌలిక వసతులు మెరుగుపరచాలని పేర్కొన్నారు. పుష్కరాల సమయంలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఇరిగేషన్ ఈఈ తిరుపతిరావు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి,ఎస్సై తమాషా రెడ్డి,ఎంపీడీఓ రవీంద్రనాథ్, దేవస్థానం ఈఈ మహేష్, సర్పంచ్ మోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పగూడెం గ్రామ పరిధిలో అక్రమ రవాణాపై రెవెన్యూ అధికారుల దాడి






**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఏప్రిల్ 15**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామ పరిధిలోని బండ్లకుంట కట్టపై నుండి అక్రమంగా మొరం తరలిస్తున్న లారీలను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. సింగారపు ఏనే గుట్ట ప్రాంతం నుండి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా తనిఖీలు నిర్వహించిన అధికారులు, అనుమతి పత్రాలు లేకుండా వెళ్తున్న లారీలను ఆపి స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్లను ప్రశ్నించి, అక్రమ రవాణాకు సంబంధించిన వివరాలు సేకరించారు. సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో అక్రమ మైనింగ్, మొరం రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

## నిప్పుల వర్షం కురిపిస్తున్న భానుడు - 43 డిగ్రీలకు చేరిన గరిష్ఠ ఉష్ణోగ్రత



**హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకు పైగా నమోదవుతన్నాయి. రానున్న మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఒకవైపు ఎండల తీవ్రత మరో వైపు ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. ఉదయం 10 గంటలు దాటిందంటే ప్రజల ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు బయపడతున్నారు. నిన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 43.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిర్మల్ జిల్లా తానూర్ 43.5 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా భీంగల్ 43.5 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల సూచనలు : రానున్న మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమేపి ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇవాళ, రేపు, ఎల్లుండి పలు జిల్లాల్లో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మధ్యాహ్నం సమయంలో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని అధికారులు సూచిస్తున్నారు. డీహైడ్రేషన్ బారిన పడకుండా చల్లని నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు లాంటివి మధ్యమధ్యలో తీసుకోవాలన్నారు. ఎండ నేరుగా తగలకుండా టోపీ లేదా గొడుగు ఉపయోగించడం మంచిదని సూచించారు.పలు జిల్లాలకు ఆరెంజ్? హెచ్చరికలు జారీ : ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్‌తో పాటు ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. రేపు ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్?తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్?గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎల్లుండి ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్?తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.ఆ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం : ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్?తో పాటు నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రేపు ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

వేసవికాలంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి : -కవడదెబ్బ సోకిన వారికి 15 నిమిషాలకు ఒకసారి కోల్డ్? స్పాంజింగ్? చేయాలి. చికిత్స చేయించాలి.

## గుంటూరుపల్లిలో హెల్మెట్ తప్పనిసరి పై అవగాహన-- గ్రామ సభ తీర్మానం








**తెలుగు గళం న్యూస్ హన్మకొండ ఏప్రిల్ 15**

హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం గుంటూరుపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రోడ్డు భద్రతపై కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ చల్ల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామంలో మోటారు వాహనాలు వినియోగించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా కాజీపేట ఎసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి గ్రామ ప్రజలకు 100 హెల్మెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ చల్ల రాకేష్ రెడ్డి కూడా హెల్మెట్లను డొనేట్ చేసి అవగాహన కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. కార్యక్రమంలో హసన్పర్తి ఎస్ హెచ్ ఓ చేరాలు, ఎస్సై దేవేందర్, ఉప సర్పంచ్, పంచాయతీ రాజ్ ఎఇ గ్రామ కార్యదర్శి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు

# సన్‌రైజర్స్‌కు భారీ ఊరట ఆ రోజే హైదరాబాద్‌కు ప్యాట్ కమిన్స్



ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మరో తీపి కబురు అందింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం ప్యాట్ కమిన్స్ త్వరలోనే జట్టుతో చేరబోతున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌పై ఘనవిజయంతో జోరు మీదున్న హైదరాబాద్‌కు, కమిన్స్ రాక మరిన్ని ఆశలను చిగురింపజేస్తోంది.గత కొంతకాలంగా వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న ప్యాట్ కమిన్స్, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, బుధవారం నాడు ఆయన అక్కడ ఫిట్‌నెస్ పరీక్షకు హాజరు కానున్నాడు. ఈ పరీక్షలో విజయం సాధిస్తే, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి పొంది నేరుగా భారత్‌కు బయలుదేరతారు. అంతా సవ్యంగా జరిగితే, ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం.

గత కొంతకాలంగా వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్న ప్యాట్ కమిన్స్, ప్రస్తుతం ఆస్ట్రేలియాలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, బుధవారం నాడు ఆయన అక్కడ ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నాడు. ఈ పరీక్షలో విజయం సాధిస్తే, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి పొంది నేరుగా భారత్‌కు బయలుదేరతారు. అంతా సవ్యంగా జరిగితే, ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం.జరిగిన యాషెస్ సిరీస్ తర్వాత కమిన్స్ మరే పోటీ క్రికెట్ ఆడలేదు. ఇటీవల జరిగిన 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా ఆయన దూరం కాగా, ఆస్ట్రేలియా జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు భారత్ వచ్చినప్పటికీ, వెన్నునొప్పి తిరగబెట్టడంతో చికిత్స నిమిత్తం మళ్ళీ స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. ఏప్రిల్ 2న కోల్‌కతాపై విజయం తర్వాత ఆయన జట్టును వీడి వెళ్లాడు.

గతేడాది జరిగిన యాషెస్ సిరీస్ తర్వాత కమిన్స్ మరే పోటీ క్రికెట్ ఆడలేదు. ఇటీవల జరిగిన 2026 టీ20 ప్రపంచకప్‌కు కూడా ఆయన దూరం కాగా, ఆస్ట్రేలియా జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందు భారత్ వచ్చినప్పటికీ, వెన్నునొప్పి తిరగబెట్టడంతో చికిత్స నిమిత్తం మళ్ళీ స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. ఏప్రిల్ 2న కోల్‌కతాపై విజయం తర్వాత ఆయన జట్టును వీడి వెళ్లాడు.కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

కమిన్స్ గైర్హాజరీలో జట్టు బాధ్యతలు చేపట్టిన ఇషాన్ కిషన్ తనదైన ముద్ర వేస్తున్నాడు. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ అద్భుత ప్రదర్శన చేసింది. 217 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోవడంలో నూతన బౌలర్లు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో నాలుగు వికెట్లతో చెలరేగారు. ప్రస్తుతం సన్‌రైజర్స్ ఐదు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది.ప్రస్తుతం జట్టులో యువ బౌలర్లు సత్తా చాటుతున్నప్పటికీ, కమిన్స్ వంటి అనుభవజ్ఞుడైన బౌలర్ మరియు సారథి తోడైతే సన్‌రైజర్స్ మరింత బలంగా మారుతుంది. ముఖ్యంగా డెత్ ఓవర్లలో కమిన్స్ బౌలింగ్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తుంది. కమిన్స్ తిరిగి రావడం వల్ల జట్టు కూర్పులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రాబోయే కీలక మ్యాచ్‌ల్లో ఆయన అందుబాటులో ఉండటం హైదరాబాద్ గెలుపు అవకాశాలను మెరుగుపరుస్తుంది.ప్రస్తుతం జట్టులో యువ బౌలర్లు సత్తా చాటుతున్నప్పటికీ, కమిన్స్ వంటి అనుభవజ్ఞుడైన బౌలర్ మరియు సారథి తోడైతే సన్‌రైజర్స్ మరింత బలంగా మారుతుంది. ముఖ్యంగా డెత్ ఓవర్లలో కమిన్స్ బౌలింగ్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తుంది. కమిన్స్ తిరిగి రావడం వల్ల జట్టు కూర్పులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రాబోయే కీలక మ్యాచ్‌ల్లో ఆయన అందుబాటులో ఉండటం హైదరాబాద్ అవకాశాలను మెరుగుపరుస్తుంది.

# టీమిండియాలోకి వైభవ్ ఎంట్రీ.. కట్‌చేస్తే



ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీని జాతీయ జట్టులోకి తీసుకోవాలని బీసీసీఐ సెలెక్టర్లు భావిస్తున్నారు. జూన్ నెలలో జరిగే ఐర్లాండ్ పర్యటన కోసం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ఎంపిక కమిటీ వైభవ్ పేరును షార్ట్‌లిస్ట్ చేసినట్లు సమాచారం. ఈ పర్యటనలో యువ ఆటగాళ్లతో కూడిన ద్వితీయ శ్రేణి జట్టును పంపాలని బోర్డు నిర్ణయించింది. వైభవ్ ఒకవేళ బరిలోకి దిగితే, అతి చిన్న వయస్సులో భారత్ తరఫున ఆడిన క్రికెటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.సచిన్, షఫాలీ రికార్డులు ప్రమాదంలో..ప్రస్తుతం పురుషుల క్రికెట్‌లో సచిన్ టెండూల్కర్ 16 ఏళ్ల 205 రోజుల వయస్సులో అరంగేట్రం చేసి రికార్డులో ఉండగా, మహిళల క్రికెట్‌లో షఫాలీ వర్మ (15 ఏళ్ల 7 నెలలు) అత్యంత పిన్న వయస్కురాలిగా ఉంది. వైభవ్ వయస్సు ప్రస్తుతం కేవలం 15 ఏళ్లు మాత్రమే. దీంతో ఐర్లాండ్ సిరీస్‌లో ఇతను బరిలోకి దిగితే సచిన్ రికార్డు కనుమరుగు కావడం ఖాయం. ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ కూడా వైభవ్ ప్రతిభను కొనియాడుతూ, అతను ఈ అరుదైన రికార్డుకు అర్హుడని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.ఐపీఎల్ 2026లో విధ్వంసంఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ ఆడిన తీరు దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరిచింది. బెంగళూరుపై 26 బంతుల్లో 78 పరుగులు, చెన్నైపై 17 బంతుల్లో 52 పరుగులు, ముంబైపై 14 బంతుల్లో 39 పరుగులు చేసి తన సత్తా చాటాడు. జస్ప్రీత్ బుమ్రా వంటి మేటి బౌలర్లను సైతం ఎదుర్కొంటున్న తీరు చూస్తుంటే, అతను అంతర్జాతీయ స్థాయికి సిద్ధంగా ఉన్నాడని ఇర్ఫాన్ పఠాన్, అనిల్ కుంబ్లే వంటి మాజీలు అభిప్రాయపడుతున్నారు.ఐర్లాండ్ సిరీస్ తర్వాత జింబాబ్వే పర్యటనకు కూడా వైభవ్ ఎంపికయ్యే అవకాశం ఉంది. జులైలో జరిగే ఇంగ్లాండ్ సిరీస్ నాటికి సీనియర్ ఆటగాళ్లు జట్టులోకి వచ్చే అవకాశం ఉన్నందున, ఈ లోపు యువ సంచలనాన్ని పరీక్షించాలని బోర్డు భావిస్తోంది. వైభవ్ రాకతో భారత బ్యాటింగ్ విభాగం మరింత కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నూర్ అహ్మద్ స్పిన్ మాయాజాలం..



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో అఫ్గానిస్థాన్ స్పిన్ సెన్సేషన్ నూర్ అహ్మద్ (చీ) శివతాండవం చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) తరఫున ఆడుతున్న ఈ యువ స్పిన్నర్, కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) బ్యాటర్లను తన గింగిరాలు తిరిగే బంతులతో ఉక్కిరిబిక్కిరి చేశాడు. కేవలం 7 బంతుల వ్యవధిలో 3 కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్ స్వరూపాన్ని పూర్తిగా మార్చేశాడు. నూర్ ధాటికి కేకేఆర్ టాప్ ఆర్డర్ కుప్పకూలిపోయింది.కోల్‌కతా నైట్ రైడర్స్ ఇన్నింగ్స్ 11వ ఓవర్ వరకు సాఫీగానే సాగింది. కానీ నూర్ అహ్మద్ బంతిని చేతబట్టాక సీన్ మొత్తం మారిపోయింది. మొదట కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానేను తన ఫ్లైట్ బంతితో ఊరించాడు. భారీ షాట్‌కు ప్రయత్నించిన రహానే, రుతురాజ్ గైక్వాడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ మరుసటి బంతికే డేంజరస్ బ్యాటర్ కామెరాన్ గ్రీన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఇక 13వ ఓవర్లో సిక్సర్ల కింగ్ రింకూ సింగ్ కూడా నూర్ చేతికి దొరికిపోయాడు. ఇలా కేవలం 7 బంతుల్లోనే ముగ్గురు కీలక ఆటగాళ్లను పెవిలియన్ పంపి మ్యాచ్‌ను సీఎస్‌కే వైపు తిప్పాడు.నూర్ అహ్మద్ నయా రికార్డ్ఈ మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టడం ద్వారా నూర్ అహ్మద్ ఐపీఎల్‌లో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. లీగ్‌లో 50 వికెట్ల మార్కును అతను అందుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అతి తక్కువ మ్యాచ్‌ల్లో (42 మ్యాచ్‌లు) 50 వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా నూర్ అహ్మద్ రికార్డు సృష్టించాడు. ఓవరాల్‌గా సునీల్ నరైన్ (32 మ్యాచ్‌లు), అమిత్ మిశ్రా (37 మ్యాచ్‌లు) అగ్రస్థానంలో ఉన్నప్పటికీ, లెఫ్ట్ ఆర్మ్ విభాగంలోఇప్పుడు అగ్రస్థానానికి చేరుకున్నాడు.

# మరోసారి పెరిగిన బంగారం ధరలు



బంగారం ధరలు రోజు రోజుకు మారుతున్నాయి. ఇప్పటికే దాదాపు లక్ష ఎనభై వేలకు ఎగబాకిన బంగారం ధరలు యుద్ధం నేపథ్యంలో దాదాపు 30 వేలకు పైగా దిగి వచ్చింది. దీంతో చాలా మంది బంగారం ధరలు లక్షకు చేరువ అవుతాయని అందరూ ఊహించారు. కానీ డాలర్ పుంజుకోవడంతో మళ్లీ గోల్డ్ రేట్స్ పెరగడం ప్రారంభమైంది. కాగా, ఏప్రిల్1,2026 బుధ వారం రోజున బంగారం ధరల స్వల్పంగా పెరిగింది.గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. గుడ్ రిటర్న్స్ ప్రకారం, హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది. విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది.విజయవాడ మార్కెట్‌లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ. 1,49,510 ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజు రూ.10 పెరగడంతో నేడు బంగారం ధర రూ. 1,49,520గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31 మంగళ వారం రోజున రూ.1,37,050గా ఉండగా, నేడు ఏప్రిల్ 1న రూ. 1,37,060గా ఉంది.ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,49,120గా ఉంది.


ఇక చెన్నై విషయానికి వస్తే బంగారం ధర స్వల్పంగా తగ్గింది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,49,130 గా ఉంగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,49,120గా ఉంది.అద విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,36,690గా ఉంది.అదే విధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మార్చి 31, మంగళ వారం రోజున 1,36,700 గా ఉండగా, ఏప్రిల్ 1 బుధవారం రోజూ. రూ.10 తగ్గడంతో 1,36,690గా ఉంది.

# లోన్‌ను ముందుగానే క్లోజ్ చేస్తే సిబిల్ స్కోర్ దెబ్బతింటుందా?




అదనపు డబ్బు లభించినప్పుడు రుణాన్ని ముందుగానే పూర్తిగా చెల్లించి ముగించాలనే ఆలోచన చాలా మందిలో ఉంటుంది. జువీ×ల భారాన్ని తగ్గించుకోవడం, వడ్డీ చెల్లింపులను ఆదా చేయడం వంటి ప్రయోజనాల దృష్ట్యా ఇది మంచి నిర్ణయంగా భావిస్తారు. అయితే ఈ ప్రక్రియను ఫోర్‌క్లోజర్ అని పిలుస్తారు. ఇది క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుందా అనే సందేహం తరచూ వినిపిస్తుంది. నిపుణుల ప్రకారం.. సాధారణంగా రుణాన్ని గడువు కంటే ముందే చెల్లించడం వల్ల క్రెడిట్ స్కోర్ దెబ్బతినదు. రుణాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాత, రుణదాతలు మీ ఖాతాను మూసివేయబడిందిగా గుర్తిస్తారు.ఇది మీరు అప్పుబాధ్యతను పూర్తిగా నిర్వర్తించినట్లు సూచిస్తుంది. ముఖ్యంగా మీరు జువీ×లను సమయానికి చెల్లించి ఉంటే, అది మీ క్రెడిట్ ప్రొఫైల్‌కు అనుకూలంగానే ఉంటుంది. క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేసే ప్రధాన అంశం రుణాన్ని ఎప్పుడు ముగించారన్నది కాదు, దాన్ని ఎలా నిర్వహించారన్నదే. అంటే, గతంలో చెల్లింపుల్లో ఆలస్యం లేదా డిఫాల్ట్‌లు ఉంటే, అవి మీ క్రెడిట్ రిపోర్ట్‌లో కొనసాగుతాయి. కాబట్టి ముందుగానే లోన్ క్లోజ్ చేసినా, పాత తప్పులు స్వయద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంత్సైన మార్పు ఏమిటంటే, 2026 జనవరి 1 నుంచి ఫ్లోటింగ్ రేట్ రుణాలపై ఫోర్‌క్లోజర్ లేదా ప్రీపేమెంట్ ఛార్జీలు రద్దు చేయబడ్డాయి. వ్యక్తిగత అవసరాల కోసం తీసుకున్న రుణాలపై బ్యాంకులు లేదా చీదీఖీజలు ఇకపై ఈ ఛార్జీలు విధించలేవు. దీంతో రుణగ్రహీతలకు ముందుగానే లోన్ ముగించడం మరింత సులభమైంది.అధిక వడ్డీ రేటు ఉన్న రుణాల విషయంలో ఫోర్‌క్లోజర్ ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది. దీని ద్వారా భవిష్యత్తులో చెల్లించాల్సిన వడ్డీ తగ్గుతుంది. అంతేకాకుండా, జువీ× భారం తగ్గడం వల్ల నెలవారీ ఖర్చుల్లో సౌలభ్యం కూడా కలుగుతుంది. మొత్తం చూస్తే లోన్‌ను ముందుగానే ముగించడం సాధారణంగా సరైన ఆర్థిక నిర్ణయంగా పరిగణించబడుతుంది. క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం ఉండే అంశం రుణ చెల్లింపుల క్రమశిక్షణ మాత్రమే, గడువు ముందు క్లోజ్ చేయడం కాదు.

# స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు



ఇంట్రాడే ట్రేడింగ్ మార్కెట్‌లోకి ప్రతిరోజూ వేలాది మంది కొత్త ట్రేడర్‌లు ప్రవేశిస్తున్నారు. వీరికి ఏ స్టాక్‌లను ఎంచుకోవాలో, ఎప్పుడు ఎంటర్ అవ్వాలి, ఎప్పుడు ఎగ్జిట్ అవ్వాలి, స్టాప్ లాస్ ఎక్కడ పెట్టాలి అనే విషయాలపై స్పష్టత ఉండదు. ఈ అంశాలపై బిజినెస్ నిపుణులు కీలక సలహాలు అందించారు. కొత్త ట్రేడర్‌లు డీమ్యాట్ అకౌంట్ ఓపెన్ చేసిన తర్వాత సరైన మార్గదర్శకత్వం లేక గందరగోళానికి గురవుతారని, అటువంటి వారికి సరైన స్టాక్ ఎంపిక విధానం చాలా ముఖ్యమని వాళ్లు అన్నారు.ఇంట్రాడే ట్రేడింగ్‌కు స్టాక్ ఎంపికలో ప్రధాన పారామీటర్‌గా వాల్యూమ్‌ను చూడాలన్నారు. వాల్యూమ్ అంటే కొనాలన్నా, అమ్మాలన్నా సులువుగా జరిగే లిక్విడిటీ అని అర్థం. మార్కెట్ పెరిగినా, తగ్గినా వాల్యూమ్ ట్రేడ్ కావాలి. మిలియన్స్, క్రోర్స్, లక్షల సంఖ్యలో జరిగే పెద్ద వాల్యూమ్ ఉన్న కంపెనీలను ఇంట్రాడే కోసం ఎంచుకోవాలి. వాల్యూమ్ ఎక్కువగా ఉండే స్టాక్‌లను గుర్తించడానికి, బీఎస్ఈ వెబ్‌సైట్‌లోని సెన్సెక్స్ 30 కంపెనీలు, నిఫ్టీ 50 కంపెనీలను పరిశీలించాలని సిఫార్సు చేశారు. ఈ 30, 50 కంపెనీలు మార్కెట్‌లో అధిక లిక్విడిటీ, వాల్యూమ్‌ను కలిగి ఉంటాయని, ఇవి మార్కెట్ ఇంజిన్ల వంటివని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ఇంట్రాడే ట్రేడింగ్ చేయాలనుకునే వారు ఈ కంపెనీల నుంచి స్టాక్‌లను ఎంచుకోవచ్చు.స్టాక్‌లను ఎంపిక చేసుకునే విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలను ఇచ్చారు. మార్కెట్ ఉదయం 9:15 గంటలకు ఓపెన్ అయినప్పటికీ, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్ ఉంటుందని తెలిపారు. బీఎస్ఈ సెన్సెక్స్‌కు వెళ్లి, 9:00 గంటలకు ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో గ్రీన్(పాజిటివ్) రంగులో ఉన్న స్టాక్‌లను గమనించాలి. ఏవైతే టాప్ గెయినర్‌లుగా ఉంటాయో వాటిని రాసుకోవాలని సూచించారు. ఉదాహరణకు, ఒకరోజు టాటా స్టీల్ 9:00 గంటలకు టాప్ గెయినర్‌గా ఉంటే, 3:30 గంటల వరకు కూడా అదే స్థానంలో ఉండే అవకాశం ఉందని ఆయన ఉదాహరించారు.9:15 తర్వాత ఈ స్క్రిప్ట్‌లను పరిశీలించడం, అలాగే రోజు చివరి వరకు వాటి కదలికలను గమనించడం ద్వారా ట్రేడర్‌లు అనుభవాన్ని పొందుతారు. ప్రీవియస్ క్లోజ్, ఓపెనింగ్ ప్రైస్, లో ప్రైస్‌లను పరిశీలించడం ద్వారా స్టాక్ కదలికలను అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు, టాటా స్టీల్ నిన్న రూ. 1103.50 వద్ద క్లోజ్ అయితే, ఈరోజు రూ. 1124 వద్ద ఓపెన్ అయ్యి, రూ. 1115.35 లోకి వచ్చిందని వివరించారు. ఈ కదలికలను అర్థం చేసుకోవడం ట్రేడింగ్‌కు ముఖ్యమని తెలిపారు. ఎంటర్ అవ్వడం, ఎగ్జిట్ అవ్వడం, స్టాప్ లాస్ పెట్టడం వంటివి ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లలో సులువుగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. మొత్తం మీద, అధిక వాల్యూమ్ ఉన్న, ప్రముఖ కంపెనీల స్టాక్‌లను పరిశీలించడం, ప్రీ-ఓపెన్ మార్కెట్‌లో వాటి పనితీరును గమనించడం ద్వారా బిగినర్‌లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో విజయవంతంగా స్టాక్‌లను ఎంచుకోవచ్చని తెలిపారు.

# పూరి జగన్నాథ్ పరిచయం.. నా లైఫ్‌కు టర్నింగ్ పాయింట్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో సంగీత దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు రఘు కుంచె. కానీ చాలా కాలంగా ఇండస్ట్రీలో ఆయన సైలెంట్ అయిన సంగతి తెలిసిందే. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు మారిన తర్వాత కూడా సంగీత పరిశ్రమ మాత్రం చెన్నై కేంద్రంగానే కొనసాగిందని రఘు కుంచె తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. చెన్నైలో అవకాశాల కోసం వెళ్లాల్సి రావడం, స్థానిక కళాకారులకు తక్కువ ప్రాధాన్యత లభించడం వంటి సవాళ్లను ఆయన వివరించారు. ఈ పరిస్థితుల్లో జెమినీ టెలివిజన్ ప్రారంభం ఆయనకు కొత్త ద్వారాలు తెరిచింది. జీకే మోహన్ పరిచయంతో "యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికి యాంకర్‌గా మారిన రఘు, దాదాపు పదేళ్ల పాటు మంచి పేరు సంపాదించుకున్నారు. ఆ సమయంలో ఎక్కువ మంది మహిళా యాంకర్లు ఉండగా, రఘు ఒక మేల్ యాంకర్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు. కెమెరామెన్ సుధాకర్, మధు పర్వా, శ్రీధర్ వంటి సాంకేతిక నిపుణుల సహకారంతో ఆయన ఇమేజ్ మరింత పెరిగిందని చెప్పారు."యువర్స్ లవింగ్లీ" కార్యక్రమానికే సంగీత దర్శకుడిగా తన మొదటి పాటను కంపోజ్ చేసిన రఘు, దానిని చంద్రబోస్ గారు రచించారని తెలిపారు. "క్షేమమా స్నేహం" పల్లవితో సాగే ఆ పాట అప్పట్లో ఎంతో మందిని అలరించిందని, ఇప్పటికీ చాలా మంది ఆ పాటను గుర్తుంచుకోవడం తన కెరీర్‌కు ఎంతో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు.

# బాబోయ్.. నెట్టింట గత్తరలేపుతున్న యాంకరమ్మ



స్రవంతి చొక్కారపు గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ప్రస్తుతం తెలుగు ప్రజలకు ఆమె యాంకర్ గా సుపరిచితమే. బిగ్ బాస్ షో ద్వారా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన స్రవంతి.. ప్రస్తుతం యాంకర్ గా, నటిగా బిజీగా ఉంటున్నారు. ఇప్పుడిప్పుడే సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ వెండితెరపై సందడి చేస్తున్నారు.స్రవంతి కెరీర్ ప్రారంభంలో రాజశేఖర్ నటించిన 'మహంకాళి' వంటి చిత్రాల్లో చిన్న పాత్రలు పోషించారు. అయితే, వివాహం తర్వాత ఆమె ఇండస్ట్రీకి దూరమయ్యారు. కానీ జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో, ఆమె ఒక జ్యూయెలరీ షాపులో సేల్స్ గర్ల్ గా కూడా పని చేశారు.స్రవంతి కెరీర్ ప్రారంభంలో రాజశేఖర్ నటించిన 'మహంకాళి' వంటి చిత్రాల్లో చిన్న పాత్రలు పోషించారు. అయితే, వివాహం తర్వాత ఆమె ఇండస్ట్రీకి దూరమయ్యారు. కానీ జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో, ఆమె ఒక జ్యూయెలరీ షాపులో సేల్స్ గర్ల్ గా కూడా పని చేశారు.గంటల కొద్దీ నిలబడటం కష్టమైనప్పటికీ కుటుంబం కోసం ఆ పనిని కొనసాగించారు. ఆర్థిక పరిస్థితులే ఆమెను తిరిగి ఇండస్ట్రీ వైపు నడిపించాయి. ఈసారి నటిగా కాకుండా యాంకర్ గా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. తన వాక్చాతుర్యంతో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.గంటల కొద్దీ నిలబడటం కష్టమైనప్పటికీ కుటుంబం కోసం ఆ పనిని కొనసాగించారు. ఆర్థిక పరిస్థితులే ఆమెను తిరిగి ఇండస్ట్రీ వైపు నడిపించాయి. ఈసారి నటిగా కాకుండా యాంకర్ గా తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. తన వాక్చాతుర్యంతో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.ముఖ్యంగా తెలుగు రియాలిటీ షో 'బిగ్ బాస్' లో రెండుసార్లు పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ సినిమా వేడుక జరిగినా స్రవంతి ఉండాల్సిందే అన్నంతగా ఆమె బిజీ అయిపోయారు. కేవలం యాంకరింగ్ కే పరిమితం కాకుండా, స్రవంతి ఇప్పుడు నటిగా కూడా రాణిస్తున్నారు.



# ఈ సినిమా చూస్తున్నంతా సేపు చాలా బాగా ఎంజాయ్ చేశా..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ సినిమా పెద్ది. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తోన్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతిబాబు, సాయి కుమార్, దివ్యేందు త్రిపాఠి, సత్య తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ ఆర్ రెహమాన్ ఈ మూవీకి స్వరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మెగా మూవీ ఈనెల 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. దీంతో ఈ సినిమా రిలీజ్ పనుల్లో బిజీ బిజీగా ఉంటున్నాడు చరణ్. అయితే ఇంత బిజీ టైమ్ లోనూ అడివి శేష్ డెకాయిట్ సినిమాను చూశాడీ మెగా హీరో. అనంతరం నిమాపై తన అభిప్రాయలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు.'ఇప్పుడే డెకాయిట్ సినిమా చూశాను ఈ సినిమా చూస్తూ చాలా బాగా ఎంజాయ్ చేశాను. హరి పాత్రలో శేష్ తన నటనతో మరో లెవెల్ కి తీసుకెళ్లారు. శేష్ నటన చాలా కాలం పాటు గుర్తుండిపోతుంది. మృణాళ్ ఠాకూర్ తన పాత్రకు ప్రాణం పోశారు. ఈ సినిమాకు ఆమె నటనే ఒక పెద్ద అసెట్. వీరే కాకుండా ఈ సినిమాలో కీలక పాత్రలో నటించిన ఇతర నటీనటులు కూడా అద్భుతమైన నటనను కనబరిచారు. సుప్రియ యార్లగడ్డ అన్నపూర్ణ స్టూడియోస్ ఈ కథను నమ్మి ఎక్కడ రాజీ పడకుండా నిర్మించారు. హైటెక్నికల్ వాల్యూస్ తో సినిమాను ప్రజెంట్ చేసిన విధానం చాలా అద్భుతంగా ఉంది. చిత్ర బృందం మొత్తానికి అభినందనలు' అనంతరం నిమాపై తన అభిప్రాయలను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు.'ఇప్పుడే డెకాయిట్ సినిమా చూశాను ఈ సినిమా చూస్తూ చాలా బాగా ఎంజాయ్ చేశాను. హరి పాత్రలో శేష్ తన నటనతో మరో లెవెల్ కి తీసుకెళ్లారు. శేష్ నటన చాలా కాలం పాటు గుర్తుండిపోతుంది. మృణాళ్ ఠాకూర్ తన పాత్రకు ప్రాణం పోశారు. ఈ సినిమాకు ఆమె నటనే ఒక పెద్ద అసెట్. వీరే కాకుండా ఈ సినిమాలో కీలక పాత్రలో నటించిన ఇతర నటీనటులు కూడా అద్భుతమైన నటనను కనబరిచారు. సుప్రియ యార్లగడ్డ అన్నపూర్ణ స్టూడియోస్ ఈ కథను నమ్మి ఎక్కడంటూ రాసుకొచ్చారు రామ్ చరణ్. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట బాగా వైరల్ అవుతుంది.షానియల్ డియో తెరకెక్కించిన డెకాయిట్ సినిమాలో అడివి శేష్, మృణాళ్ జంటగా నటించారు. ఏప్రిల్ 10న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళు తోంది. ఇప్పటికే న్యాచురల్ స్టార్ నాని, నాగ్ అశ్విన్, లేటెస్ట్ గా రామ్ చరణ్ తదితర సినీ ప్రముఖులు ఈ సినిమాను చూసి ప్రశంసలు కురిపించారు.

# ఆ టాలీవుడ్ స్టార్ హీరోతో అలియా భట్



బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ క్రేజ్ గురించి తెలిసిందే. హిందీలో తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసిన ఈ అమ్మడు.. గంగుబాయి కతియవాడి వంటి సినిమాతో జాతీయ అవార్డ్ అందుకుంది. గ్లామరస్ కథానాయికగా.. ఇటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోనూ మెప్పించింది. ఇదివరకే తెలుగులో ఓ సినిమాలో కనిపించి దక్షిణాది సినీ ప్రియుల హృదయాలు గెలుచుకుంది అలియా.తాజాగా ఈ అమ్మడు మరోసారి తెలుగు తెరపై సందడి చేయనుందని టాక్. రాబోయే పాన్ ఇండియా తెలుగు చిత్రంలో ఓ కీలకపాత్రలో ఈ ముద్దుగుమ్మ కనిపించనుందని టాక్. ఆ సినిమాలో ఒక ముఖ్య పాత్ర కోసం అలియా పేరును పరిశీలిస్తున్నారట మేకర్స్. ఇది ఖరారైతే మరోసారి తెలుగు సినీప్రియులను ఈ అమ్మడు అలరించడం ఖాయమని తెలుస్తోంది. తాజాగా ఈ అమ్మడు మరోసారి తెలుగు తెరపై సందడి చేయనుందని టాక్. రాబోయే పాన్ ఇండియా తెలుగు చిత్రంలో ఓ కీలకపాత్రలో ఈ ముద్దుగుమ్మ కనిపించనుందని టాక్. ఆ సినిమాలో ఒక ముఖ్య పాత్ర కోసం అలియా పేరును పరిశీలిస్తున్నారట మేకర్స్. ఇది ఖరారైతే మరోసారి తెలుగు సినీప్రియులను ఈ అమ్మడు అలరించడం ఖాయమని తెలుస్తోంది.ఇప్పటికే ఆ ప్రాజెక్ట్ పై దేశవ్యాప్తంగా విపరతీమైన బజ్ నెలకొంది. ఎప్పుడెప్పుడు ఆ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అడియన్స్. ఈ క్రమంలోనే మోస్ట్ అవైటెడ్ చిత్రంలో ఇప్పుడు అలియా సైతం భాగమవుతుందనే టాక్ వినిపించడంతో ఆ ప్రాజెక్ట్ పై మరింత హైప్ ఏర్పడింది. ఇంతకీ ఆ ప్రాజెక్ట్ ఏంటీ.? అనే విషయాలు తెలుసుకుందామా. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్ పై దేశవ్యాప్తంగా విపరతీమైన బజ్ నెలకొంది. ఎప్పుడెప్పుడు ఆ సినిమా విడుదలవుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అడియన్స్. ఈ క్రమంలోనే మోస్ట్ అవైటెడ్ చిత్రంలో ఇప్పుడు అలియా సైతం భాగమవుతుందనే టాక్ వినిపించడంతో ఆ ప్రాజెక్ట్ పై మరింత హైప్ ఏర్పడింది. ఇంతకీ ఆ ప్రాజెక్ట్ ఏంటీ.? అనే విషయాలు తెలుసుకుందామా.ఎన్టీఆర్ హీరోగా డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ చిత్రం డ్రాగన్ (ప్రచారంలో ఉన్న పేరు).


## అలియా భట్

# ఇండస్ట్రీని ఏలిన స్టార్ హీరో అతడు.. ఫెయిల్ కావడానికి కారణం ఇదే..



టాలీవుడ్ ఇండస్ట్రీలో నటుడు, నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్నారు మురళి మోహన్. అలాగే రియల్టర్, రాజకీయ నాయకుడిగా పలు రంగాలలో అపారమైన విజయాన్ని సాధించారు. తెలుగు సినీ పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రస్థానం, విజయ రహస్యాలు, ఇతర నటులు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినీ రంగంలో ఆర్థిక క్రమశిక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ వంటి దిగ్గజాల కాలం నుంచి నేటి వరకు పరిశ్రమలో ఎంతోమంది విజయం సాధించారని, అయితే హరనాథ్, రాజబాబు వంటి కొందరు నటులు వ్యక్తిగత నిర్ణయాలు, ఆర్థిక నిర్వహణ లోపాలతో ఇబ్బందుల పాలయ్యారని మురళీ మోహన్ గుర్తుచేసుకున్నారు. "ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు" అనేది ఈ అనుభవాల నుండి తాను నేర్చుకున్నానని తెలిపారు. గత తరంలో జరిగిన పొరపాట్లను నేర్చుకుని, తర్వాతి తరం హీరోలు ఆర్థికంగా ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తున్నారని, సంపాదించిన డబ్బును ఎలా పెట్టుబడి పెట్టాలో, ఎలా సురక్షితంగా ఉండాలో వారికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

# జబర్దస్త్ మానేయడానికి అసలు కారణం ఇదే.



ప్రముఖ కమెడియన్ గెటప్ శ్రీను తన కెరీర్, "జబర్దస్త్" నుండి సినిమాలకు మారిన అనుభవాలు, మల్లెమాల సంస్థ పట్ల తన అపారమైన కృతజ్ఞతను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తొలుత సినిమాల్లోకి రావాలని ప్రయత్నించినా, చిన్న వయస్సు కారణంగా అవకాశాలు దక్కలేదని, ఆర్థిక ఇబ్బందులతో వెనక్కి వెళ్లాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. అనంతరం మల్లెమాల సంస్థ తన జీవితానికి "రెండవ జన్మస్థలం" అయ్యిందని, అది తనకు లైఫ్, ఇల్లు, కార్, ఆర్థిక స్థిరత్వాన్ని ఇచ్చిందని శ్రీను కృతజ్ఞతగా గుర్తుచేసుకున్నారు. "ఇంత ఇస్తున్నప్పుడు మనం కూడా తిరిగి ఇవ్వాలి" అనే బాధ్యతతో అక్కడ కొనసాగానని తెలిపారు. అయితే, "రంగస్థలం" వంటి సినిమాలు చేస్తున్నప్పటికీ, టీవీ షెడ్యూల్స్ కారణంగా సినీ దర్శకులు తనకు డేట్లు ఇవ్వడానికి వెనకాడారని, "నాన్నకు ప్రేమతో" వంటి పలు మంచి సినిమా అవకాశాలు కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. దర్శకులు "టీవీలో బిజీగా ఉన్నావు కదా, డేట్లు సమస్య అవుతాయని" చెప్పేవారని ఆయన పేర్కొన్నారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.